తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 16 జూలై 2026
పేజీలు : 8
Follow :

# ఎల్‌నినో ఎఫెక్ట్.. రైతుల ఆందోళన

○ వర్షాల కోసం రైతుల ఎదురుచూపులు ○జూలైలో పెరిగిన ఎండలు.. అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అవస్థలు ○చినుకు జాడేది - పత్తి మొక్కలు ఎండుదశకు



**హుజూర్‌నగర్, జులై 15 (జనంసాక్షి) :** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది రుతుపవనాలు నిరాశపరుస్తున్నాయి. జూలై నెల మధ్యకు వచ్చినా రాష్ట్రంలో వర్షాలు కరువయ్యాయి. దీంతో రైతులు ఆకాశం వైపు చూస్తూ కూర్చున్నారు. జూన్‌లో ఆశతో విత్తిన పత్తి, మొక్కజొన్న, కంది విత్తనాలు తేమ లేక మొలకెత్తలేదు. కొన్ని చోట్ల మొలిచిన మొక్కలు కూడా ఎండిపోతున్నాయి. వరి నారుమడులు కూడా నీళ్లు లేక ఎండుతున్నాయి. బోర్లలో నీరు అడుగంటడంతో పాటు కరెంట్ కోతలు రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. "గతేడాది ఇదే సమయానికి రెండుసార్లు దుక్కి దున్నాం. ఈసారి పొలాల్లో చీలికలు వచ్చాయి. విత్తనాలకు, ఎరువులకు వేలకు వేలు ఖర్చు పెట్టాం. వర్షం రాకపోతే అంతా బూడిదలో పోసిన పన్నీరే" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూలై నెలలో కూడా మళ్లీ ఎండలు తీవ్రమయ్యాయి. ఉష్ణోగ్రతలు అధికంగా పెరగడంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉక్కపోతతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్లపై, బస్టాండ్లలో జనసంచారం బాగా తగ్గింది. కూలీలు ఈ ఎండలోనే పనిచేయాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**వర్షాలు లేకపోవడంతో రైతన్నల్లో ఆందోళన**

కాలం గడుస్తున్నా వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జులైలో విత్తనాలు వేయాల్సిన సమయం వచ్చినా పొలాల్లో తేమ లేకపోవడంతో అడుగు ముందుకు పడడం లేదు. బోర్లలో నీళ్లు తగ్గడంతో పాటు కరెంట్ కోతలు



# ఫోక్సో కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

○నిందితుల నుండి మూడు ఆటోలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
○వివరాలు వెల్లడించిన కొత్తగూడెం డీఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 15 జనంసాక్షి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నమోదైన ఓ పోక్సో (ఖూఅూా) కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు కొత్తగూడెం డీఎస్పీ వెల్లడించారు. బుధవారం 2టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, దాడుల విషయంలో పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని డీఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, బాధితులకు చట్టపరంగా పూర్తి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ కేసులో నిందితులుగా మార్తి రామకృష్ణ ఆటో డ్రైవర్ గరీబ్ పేట , కలకుంట్ల విజేందర్ ఆటో డ్రైవర్ గరీబ్ పేట, బడేటి మహేష్ ఆటో డ్రైవర్ గరీబ్ పేట, జాలె నవీన్ ఆటో డ్రైవర్ గరీబ్ పేట అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పై గణేష్ సుజాతనగర్ మండలం, వెంకటేష్ బయ్యారం కేసు దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ పేర్కొన్నారు.

# సిసి రోడ్లు ప్రారంభించిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఎరుపాలెం, జులై 15 (జనంసాక్షి):** ఎర్రుపాలెం మండలంలో రేమిడిచర్ల,రామాపురం, తక్కెళ్ళపాడు, రామన్నపాలెం, ఎర్రుపాలెం పలు గ్రామాల్లో ఎంపీ నిధులతో నిర్మించిన సిసి రోడ్ల కు ఖమ్మం ఎంపీ రామ్ సహాయం రఘురాం రెడ్డి, బుధవారం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ నిధులతో మరికొన్ని రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ను ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ ఎంపీ రామ్ సహాయం రఘురాం రెడ్డికి నాయకులు,ప్రయాణికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. రైల్వే అధికారులతో మాట్లాడి ట్రైన్ హాల్టింగుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ, చైర్మన్, బండారు. నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ సభ్యులు,శీలం.ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు, బిలారి.వెంకటేశ్వరరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి.సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షుడు బొగ్గుల.శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి, సర్పంచ్లు ముక్కర రామకృష్ణారెడ్డి, సంద్రు.అశ్విని, ఎర్రుపాలెం, శివాలయం, చైర్మన్, మగినం. జయలక్ష్మి, జిల్లా నాయకులు కోటారాం బాబు, కడియం. శ్రీనివాసరావు, ఎం.అప్పారావు, మల్లెల.లక్ష్మణరావు, బుర్ర.వెంకట్ నారాయణ, అంకశాల.శ్రీనివాసరావు, గుడేటి.బాబురావు, దేవరకొండ,శీను, డి.వెంకటరత్నం, పలువురు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు జలాలు రైతులకు.. మద్దుకూరు కెనాల్ నుంచి చెరువుల ద్వారా నీటి పంపిణీ

**చంద్రుగొండలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విస్తృత పర్యటన**

**చంద్రుగొండ, జూలై 15 (జనంసాక్షి):** సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రైతుల చెంతకు చేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. బుధవారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన మద్దుకూరు కెనాల్‌ను పరిశీలించారు. రైతుల విజ్ఞప్తి మేరకు మద్దుకూరు కెనాల్ నుంచి మద్దుకూరు ప్రాజెక్టుతో పాటు మరో నాలుగు గ్రామాల చెరువులకు తాత్కాలికంగా గోదావరి జలాలను మళ్లించి, చెరువులను నింపి ఆయకట్టుకు సాగునీరు అందించే పనులను గురువారం నుంచే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్మాణంలో ఉన్న డైనింగ్ హాల్ పనులను పరిశీలించి, ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనానికి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, వసతి గృహానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, ఇస్లావత్ రుక్మిణి, గుగులోతు బాబు, మాలోత్ గోపాల్, బొర్రా సురేష్, ఇమ్రాన్, వసీం, అప్పారావు, కోటేశ్వరరావు, రామకృష్ణ, సురేష్‌తో రైతులు నరుకుల్ల సత్యనారాయణ నాగరాజు తో పాటు ఎమ్మార్వో జగదీశ్వరరావు , డీఈ భాస్కరరావు, ఏఈఈ కార్తీక్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత తదితర అధికారులు పాల్గొన్నారు.



# నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నల్గొండ, జులై 15,(జనం సాక్షి):** 2027-28 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయ ద్వారా 6వ తరగతిలో ఉచిత నివాస ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ సహాయ (ఎయిడెడ్) మరియు గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోగా ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవోదయ ప్రవేశ పరీక్షను 2026 నవంబర్ 28వ తేదీ శనివారం ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నవోదయ ప్రవేశాలపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వాన కోసం ఎదురుచూపులు..

# రైతు ఇంట వేదనలు..




## వర్షాభావం రైతు జీవితంపై తీవ్ర ప్రభావం..

## ఒక్క చినుకు రాకతో పుడమి పులకరిస్తుంది..

## అన్నదాత ఆనందిస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుంది..



**మణుగూరు,జూలై 15 (జనంసాక్షి):**
వానమ్మా... వానమ్మా.. ఒక్కసారన్నా వచ్చిపో!
నేల తల్లిని ఒక్కసారన్నా ముద్దాడిపో! అంటూ రైతులు వానల కోసం ఎదురుచూస్తూ విత్తనాలు చల్లిన పొలాలు ఇప్పుడు బీటలు వారుతున్నాయి. భూమి పగుళ్లు కేవలం నేలకే కాదు... రైతు గుండెలో ఏర్పడుతున్న బాధకు కూడా నిదర్శనం.ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో వేలాది ఎకరాల్లో సాగు నిలిచిపోయింది. కొందరు రైతులు అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి విత్తినా మొలకలు ఎండిపోయాయి. మరికొందరు వర్షం కోసం ఎదురుచూస్తూ పొలాల్లోకి వెళ్లలేక ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతుండగా, మరోవైపు ప్రకృతి సహకరించకపోవడంతో రైతు పరిస్థితి దయనీయంగా మారింది. చెరువులు అడుగంటాయి. బోర్లు ఎండిపోతున్నాయి. పశువులకు తాగునీరు, మేత దొరకడం లేదు. గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా రోజురోజుకూ తీవ్రమవుతోంది. రైతు కుటుంబాల్లో ఆందోళన పెరుగుతోంది. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు... అన్నీ రైతు భుజాలపై భారంగా మారాయి.

**వరుణుడు అనుగ్రహం :**
ఒక్క జల్లుకు బీటలు వారిన నేల మళ్లీ పచ్చగా మారుతుంది.ఒక్క చినుకుకు రైతు కళ్లలో మళ్లీ ఆశ మొలుస్తుంది.అన్నదాత ఆనందిస్తేనే... దేశం సుభిక్షంగా ఉంటుంది. వ్యవసాయం కేవలం రైతు జీవనాధారం మాత్రమే కాదు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతు పండిస్తేనే మార్కెట్లు కళకళలాడతాయి. రవాణా, వ్యాపారం, పరిశ్రమలు, వినియోగదారుల జీవనం అన్నీ వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటి రైతు నేడు వాన కోసం ఆకాశాన్ని వేడుకోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరం.ప్రభుత్వం కూడా ఇలాంటి పరిస్థితుల్లో వేగంగా స్పందించాలి. వర్షాభావ మండలాలను గుర్తించి రైతులకు తక్షణ సహాయం అందించాలి. పంట బీమా క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలి. వడ్డీలేని రుణాలు, విత్తనాల సబ్సిడీ, పశు వులకు మేత, తాగునీటి ఏర్పాట్లు చేపట్టాలి. చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ వంటి దీర్ఘకాలిక చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి.ప్రకృతి ముందు మనిషి చిన్నవాడే కావచ్చు. కానీ రైతు కష్టాన్ని తగ్గించడం మాత్రం సమాజం, ప్రభుత్వాల బాధ్యత. రైతు కన్నీటి వెనుక ఒక కుటుంబం ఉంటుంది. ఆ కుటుంబం వెనుక దేశ భవిష్యత్తు ఉంటుంది.

**ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలి:**
ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వర్షాభావం ప్రభావిత ప్రాంతాలను వెంటనే గుర్తించి పంట నష్టాన్ని అంచనా వేయాలి. నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించడంతో పాటు, పంట రుణాల చెల్లింపులకు గడువు పొడిగింపు, వడ్డీ రాయితీలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై అందించాలి. చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, సూక్ష్మ సేద్య పద్ధతుల ప్రోత్సాహం, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించడం వంటి దీర్ఘకాలిక చర్యలపై దృష్టి పెట్టాలి.వాతావరణ మార్పులు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లను తీసుకురానున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని మరింత స్థిరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. రైతుకు సాంకేతిక పరిజ్ఞానం, ఖచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించడం, పంటల బీమా పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం కూడా కీలకం.

**రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి:**
నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులను సబ్సిడీ పై అందించాలి. ఉపాధి హామీ వంటి గ్రామీణ ఉపాధి కార్యక్రమాల ద్వారా రైతు కుటుంబాలకు అదనపు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సాగునీటి కోసం చెరువులు కాలువలు జలాశయాలను అభివృద్ధి చేసి నీటి సౌకర్యం కల్పించాలి. డ్రిప్ స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులకు ప్రోత్సాహకాలు అందించాలి. రైతులకు వాతావరణ సమాచారం ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు సబ్సిడీలు ప్రోత్సాహకాలు అందించి సాగు ఖర్చును తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

ఎడారి రమేష్
రైతు సంఘం మండల అధ్యక్షులు

## తొండలగోపవరంలో సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన





**మధిర, జూలై 15 (జనంసాక్షి):**
మధిర మండల పరిధిలోని తొండలగోపారం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహకారంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా రూ.11లక్షలతో సిసి రోడ్లు, ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.10లక్షలు మంజూరు చేశారు.
బుధవారం మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్, మాజీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, సర్పంచ్ షేక్ కన్ననీ సాహెబ్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ లు పాల్గొని అభివృద్ధి? కార్యక్రమాలకు
పూజా కార్యక్రమం చేసి పనులు ప్రారంభించారు.
ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొండల గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలో రెండు వివో బిల్డింగులు సిసి రోడ్లు దాదాపు రూ.20 లక్షలు నిధులు స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారని, గత సంవత్సరంలో కూడా రూ.30 లక్షలు సిసి రోడ్ల కు మంజూరు చేయగా రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు.
అలాగే తొర్లపాడు నందు గల ప్రాథమిక పాఠశాల పూర్తి శిథిలావస్థ దశకు చేరుకున్నదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి విన్నవించగా నూతన బిల్డింగ్ మంజూరు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ సూర్యదేవర వెంకటేశ్వరరావు నారెట్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు రామ పెద్దలు నల్లమల బాబురావు వేల్పుల సత్యనారాయణ ఉప సర్పంచ్ సుంకర రామారావు వార్డ్ మెంబర్లు బొబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ కాశి పోయిన అరుణ శేషా కుమార్ ఐలపోగు కృపావరం షేక్ బికార్ సాహెబ్ మేడేపల్లి మాధవరావు నల్లమల భద్రరావు చేబ్రోలు వెంకటేష్ చేబ్రోలు రాము పుల్లూరు సైదమ్మ నల్లమల రామ్మోహన్రావు రొయ్యల మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ - వేముల తేజ ఉదార విరాళం




**ఖమ్మం కార్పొరేషన్ జూలై 15 (జనంసాక్షి)**
ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాకూడదనే మహోన్నత లక్ష్యంతో ఖమ్మం జిల్లా ఫౌండేషన్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఒకటైన ఎన్ఐటీ రూర్కేలాలో ఎంబీఏ విద్యను అభ్యసిస్తున్న గడ్డం వెంకటేశ్వర్లు రెండో సెమిస్టర్ ఫీజు చెల్లింపునకు అవసరమైన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సౌజన్యంతో అందజేశారు. ఈ సహాయాన్ని దాత వేముల తేజ కు అందించడం విశేషం.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, అధ్యాపకులు, సామాజిక సేవకులు, దాతలు పాల్గొని విద్యార్థిని అభినందించారు. వక్తలు మాట్లాడుతూ, విద్య ద్వారా మాత్రమే వ్యక్తి, కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక సమస్యల కారణంగా తమ లక్ష్యాలకు దూరం కాకుండా చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షుడు బయ్యాన బాబురావు మాట్లాడుతూ, విద్యా సేవే అత్యున్నత సేవ అని, పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని అందించడం ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజంలోని దాతలు మరింత ముందుకు వచ్చి విద్యార్థులకు అండగా నిలిస్తే రాష్ట్రం, దేశం మరింత మంది ప్రతిభావంతులను అందుకుంటుందని పేర్కొన్నారు.దాత వేముల తేజ మాట్లాడుతూ, విద్య కోసం చేసే విరాళం భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా నిలుస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు చేయూత అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం కొనసాగిస్తానని తెలిపారు.ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు సూరంపల్లి రాంబాబు గారు మాట్లాడుతూ, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సమాజం నుంచి లభించే ప్రోత్సాహం వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. ఫౌండేషన్, దాత వేముల తేజ చేపట్టిన ఈ కార్యక్రమం మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.సహాయం అందుకున్న గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఉన్నత విద్యను కొనసాగించేందుకు చేయూతనిచ్చిన వేముల తేజ కి, ఖమ్మం జిల్లా ఫౌండేషన్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా సేవ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా వేముల తేజ తల్లితండ్రులను కళాశాల అధ్యాపకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. .శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డా. బి.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి డా. రవికుమార్, డా. . సుజాత, డా. అనిత, డా. విజయ్ కుమార్, డా. కె. కార్తీక్, డా. . కిరణ్ కుమార్, డా. కిరణ్ కుమార్, ఉదయశ్రీ, ప్రొఫెసర్ సర్వేశ్వరరావు, డాకూరి బంగారి, మధు, ప్రొఫెసర్ గంటయ్య గుప్తా, డా. నాగేశ్వర రావు మరియు ఫౌండేషన్ బాధ్యులు బోనాల రామకృష్ణ తదితరులు పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎక్మో విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం

**○చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం**

**○యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ**




**సూర్యాపేట (జనంసాక్షి):**
తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో ఎక్మో కృత్రిమ గుండె ఊపిరితిత్తుల పరికరం విధానం ఒక సంజీవనిలా మారుతుందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం యొక్క విశిష్టతను, మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ప్రాణం నిలిపే ఎక్మో విధానంలో చివరి దశ ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ వెనో-వీనస్ ఎక్మో లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని తెలిపారు.ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుందన్నారు. ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి, దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుందని తెలిపారు.ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు,దాత దొరికే వరకు ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైందని వివరించారు.ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అన్నారు. రక్తం గడ్డకట్టడం, అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ గుండె ఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు, ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు.శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం, వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి, కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని అన్నారు. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ రిహాబిలిటేషన్ ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని వివరించారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం సీనియర్ మేనేజర్ పరమేష్, మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఆప్యాయంగా వైద్య సేవలు అందించాలి

**కమలా నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్**

నాగార్జునసాగర్, జూలై 15 జనం సాక్షి:
రోగులతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.బుధవారం నాగార్జునసాగర్‌లోని కమలా నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆరోగ్య సహాయ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, అక్కడ సిబ్బంది లేకపోవడంపై ఆసుపత్రి అధికారి నుంచి వివరణ కోరారు.ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందిన తమ కుమార్తెకు ఆరోగ్య ధ్రువీకరణ పత్రం కోసం వచ్చామని ఓ కుటుంబం వివరించింది. మరో మహిళ అధిక రక్తంలో చక్కెర స్థాయితో చికిత్స కోసం వచ్చినట్లు చెప్పగా, ఆమెకు ధైర్యం చెప్పిన కలెక్టర్, విధుల్లో ఉన్న వైద్యుడిని పిలిచి తగిన ఆహార నియమాలు వివరించి చికిత్స అందించాలని సూచించారు.అనంతరం ఔషధ పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, మందుల నిల్వలు, పంపిణీ వివరాలను నమోదుపుస్తకంలో కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. బాహ్య రోగుల విభాగాన్ని పరిశీలించి, రోజూ సుమారు 200 మంది చికిత్స కోసం వస్తున్నట్లు తెలుసుకున్నారు.ముఖ్యంగా ప్రసవం కోసం వచ్చే గర్భిణులతో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని, వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని నర్సింగ్ సిబ్బందికి సూచించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం లేదా అమర్యాద ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
కుక్కలు, కోతులు కరిచిన బాధితులకు అవసరమైన టీకాలు, మందులు అందుబాటులో ఉన్నాయా అనే విషయంపై ఆరా తీశారు. ప్రతిరోజూ వైద్య సేవలకు సంబంధించిన వివరాలను నమోదుపుస్తకంలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఓ బాలికపై కోతి దాడి జరిగిన విషయం తెలుసుకున్న కలెక్టర్, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి అధికారి వివరించారు. కోతుల సమస్య నివారణకు త్వరలోనే కోతుల జనాభా నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.మూత్రపిండ శుద్ధి చికిత్స కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగితో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. చికిత్స సంతృప్తికరంగా అందుతోందని రోగి తెలిపారు.ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అధికారి హరికృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మానస స్వర్ణ సుమన్, తహసీల్దార్ ఖాసీం, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు, వైద్యురాలు అనిత రాణి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారులు దాడులు..

**-లాలీ తండాలో సారా పట్టివేత**

**-3 లీటర్ల సారా, 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**



హుజూర్‌నగర్, జులై 15 (జనంసాక్షి) : హుజూర్‌నగర్ నియోజకవర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మఠంపల్లి మండలం లాలీ తండా గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లాలి తండాకు చెందిన బానోత్ భగ్నా అనే వ్యక్తి టీవీఎస్ వాహనంపై అక్రమంగా సారా తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎస్.ఐ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాన్ని సీజ్ చేసి, 3 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడికి చెందిన సారా తయారీకి వినియోగిస్తున్న 400 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమ మద్యం, సారా తయారీ, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు గురువయ్య, గోపిరెడ్డి, డ్రైవర్ ఉపేందర్ పాల్గొన్నారు.

# సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి




సూర్యాపేట(జనంసాక్షి):
రాష్ట్రంలో సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జన జాగరణ యాత్ర జిల్లా కేంద్రంకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఈ నెల 11న ప్రారంభమైన జనజాగరణ యాత్ర 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో కొనసాగుతుందని తెలిపారు. 207 జేఏసీలు,జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల మద్దతుతో ఈ యాత్ర సాగుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలవుతున్న పాత పెన్షన్ అమలుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సుమారు 2.6 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేస్తున్నామని తెలిపారు.30 ఏళ్ల సేవ అనంతరం కూడా సీపీఎస్ ఉద్యోగులకు 5 నుంచి 6 వేల రూపాయల లోపు మాత్రమే పెన్షన్ వస్తుందని, ఇప్పటికే పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులకు ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద ఉచిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.డీఏ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు అందలేదన్నారు.ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం ప్రభుత్వం విడుదల చేయనున్న నిధుల్లో సీపీఎస్ ఉద్యోగుల బకాయిలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ఆగస్టు 23న హైదరాబాద్ లో నిర్వహించే ఛలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, జిల్లా కోశాధికారి గుయ్యాని ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ యూసుఫ్, సంయుక్త కార్యదర్శి నారాయణదాసు సతీష్ కుమార్, మామిడి సురేందర్, చిట్యాల సతీష్, సురభి శేఖర్, వీరారెడ్డి, షఫీ, మౌనిష్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిడి అరవిందు, ప్రధాన కార్యదర్శి కిషన్ ప్రసాద్, బిసిటియు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, దండుగుల మల్లయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు రైల్వేలైన్ సాధించే వరకు పోరాటం కొనసాగాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సూర్యాపేట ఎంతో కీలకమైనప్పటికి రైల్వే లైన్ లేకపోవడం ఎంతో విచారకరమని, రైల్వే సాధించేందుకు తప్పనిసరిగా నిరంతర పోరాటం అవసరమని ప్రముఖ వైద్యులు, కౌన్సిలర్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేటలో రైల్వే సాధన సమితి నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట చుట్టూ అనేక రైల్వే లైన్లు ఉన్నాయని, అటు ఖమ్మం నుండి కానీ నల్లగొండ నుండి గాని మిర్యాలగూడ నుండి గాని చిట్యాల నుండి గాని లేదా జనగామ నుండి గాని రైల్వే లైన్ తీయాలని ఎంతో కాలంగా సూర్యాపేట ప్రజలు అడుగుతూ వచ్చారని కానీ ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేపథ్యంలోనే ఉద్యమాల అవసరాలు ఏర్పడతాయని, ఈ ఉద్యమం ఎప్పటికప్పుడు అనేక కార్యక్రమాలు తీసుకొని ఈ కార్యాలయం ద్వారా ప్రజలను చైతన్యపరిచి బలమైన ఉద్యమాలు నిర్మించి సూర్యాపేట రైల్వే సాధించాలనివిజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు రాజకీయాలకు అతీతంగా సూర్యాపేటకు రైలు సాధించేందుకు సహకరించాలని కోరారు. సూర్యాపేట రైలు సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సూర్యాపేట ప్రాధాన్యతను వివరించి రైల్వే లైన్ కోసం అడగాలని కోరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన రైల్వే సాధన సమితి అధ్యక్షులు డేగల జనార్దన్ మాట్లాడుతూ రైల్వే సాధన కోసం రాజకీయ పార్టీల సంఘీభావం కోరుతూ మొత్తం పౌర సమాజాన్ని మేల్కొల్పాలని తాము భావిస్తున్నట్టుగా ప్రకటించారు. రైల్వే ఉద్యమాలను రాజకీయాలకతీతంగా నిర్వహిస్తూ రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతూనే పౌర సమాజం ముందుకు సాగుతుందని అన్నారు. ఉద్యమ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రజా వైద్యులు రైల్వే సాధన సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.రంగారెడ్డి, రైల్వే సాధన సమితి సలహాదారులు లింగంపల్లి భద్రయ్య, ప్రముఖ సామాజిక ఉద్యమకారులు చింతలపాటి చిన్న శ్రీరాములు, నీలా శ్రీనివాస్, ఎల్ఐసి జిల్లా నాయకులు గడ్డం వెంకన్న, సిపిఐ ఎంఎల్ నాయకులు కారింగుల వెంకన్న, వెంకట్ యాదవ్, టిఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, రైల్వే సాధన కోసం కృషి చేసిన ఆమనగంటి సైదులు మాట్లాడారు. బుద్ధ సత్యనారాయణ, ఎర్ర అఖిల్,



మన్నెం యాదగిరి, నల్లపాటి అప్పారావు బయ్యా మల్లికార్జున్, కోడి వెంకటయ్య, పోతురాజు నరసయ్య మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మేళ్లచెరువులో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు, నాకా బంధీ: 19 బైక్‌లు సీజ్

**మేళ్లచెరువు జనంసాక్షి**
రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని మేళ్లచెరువు సబ్ ఇన్‌స్పెక్టర్ నవీన్ తెలిపారు. స్థానిక మై హోమ్ పార్కింగ్ యార్డ్‌లో పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి సరైన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అనంతరం పార్కింగ్ యార్డ్ పరిసరాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ స్పష్టం చేశారు. అలాగే మేళ్లచెరువులో నిర్వహించిన నాకా బంధీ కార్యక్రమంలో నెంబర్ ప్లేట్ లేని 19 మోటార్ సైకిళ్లను పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో రికార్డు సాధించడం గర్వకారణం

### ఆత్మరక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలి: సీఐ శివ శంకర్ నాయక్

**కోదాడ,( జనం సాక్షి):**



కరాటే పోటీల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏప్రిల్ 26న నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే పోటీల్లో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రపంచ వేదికపై కోదాడ పేరును మారుమోగించిన కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్, ఆయన శిక్షణలోని విద్యార్థులను సిఐ శివశంకర్, ఎస్ఐలు అభినందించి సన్మానించారు. అనంతరం సిఐ శివశంకర్ మాట్లాడుతూ కఠోర సాధన, నిరంతరశ్రమతోనే ఇలాంటి అంతర్జాతీయ విజయాలు సాధ్యమవుతాయన్నారు. కరాటే వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, ఈ విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ముఖ్యంగా ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. కోదాడ చరిత్రలో ఈ గిన్నిస్ రికార్డ్ సాధన ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కుసుమ ఉపేందర్ రెడ్డి, అజయ్ కుమార్, మల్సూర్, విజేతలైన విద్యార్థులు పొక్కుల ప్రణీత్, పొక్కుల రక్షిత్, శీలం వరుణ్, కంకిపాటి ఉదితి, తిరగమల్ల వేదశ్రీ నిత్య, మోకా అక్షయ, మోకా అక్షిత, వేముల కరుణ్ కుమార్, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## జానకమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి

**హాలియా జనసాక్షి జూలై 15**
హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి× గారి అత్తగారైన యేల్గూరి జానకమ్మ మంగళవారం మధ్యాహ్నం సుమారు 12గంటలకు స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ వారి స్వగృహం ఓఛీ వెంచర్ నందు కీ.శే యేల్గూరి జానకమ్మ పార్థివదేహానికి ఈరోజు పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ సర్పంచ్ సైదులు యాదవ్,చలకుర్తి సర్పంచ్ సల్లా అంజిరెడ్డి,హాలియ మున్సిపాలిటీ 4వ వార్డు బి.ఆర్.యస్ కౌన్సిలర్ కడమంచి శ్రీను,ఉప సర్పంచుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల భాస్కర్ రెడ్డి, నల్గొండ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు,హాలియ మున్సిపాలిటీ మాజీ బి.ఆర్.యస్ కౌన్సిలర్ వర్రా వెంకటరెడ్డి, నాగార్జునసాగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకటరెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ రెడ్డి,నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,బి.ఆర్.యస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ చంద్రమౌళి నాయక్,బొమ్మిశెట్టి ఆంజనేయులు,పోశం శ్రీను,కాతోజు యల్లయ్య చారి,మోహన్ చారి, కృష్ణయ్య చారి, మహేష్, షేక్ నాసిర్,జానీ, కోడుమూరు వెంకటరెడ్డి,ఓర్సు వెంకట్,అలుగుబెల్లి ఆదిరెడ్డి,గానూతల గోవర్ధన్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కోమటి మధు,వెంచర్ అశోక్, ఉమాశంకర్ శెట్టి,చిట్టిప్రోలు శ్రీను,బ్రహ్మాచారి,ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు హాలియ మున్సిపాలిటీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## ఎల్‌నినో ఎఫెక్ట్.. రైతుల ఆందోళన



అదనపు భారంగా మారాయి."ప్రతి ఏటా ఈ టైంకి వర్షాలు వచ్చేవి. ఈసారి ఆకాశం వైపు చూస్తూ కూర్చున్నామని రైతులు వాపోతున్నారు. విత్తనాలు, ఎరువులు కొని పెట్టుకున్నాం కానీ ఎప్పుడు వేయాలో అర్థం కావడం లేదు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక పత్తి మొక్కలు ఎండు దశకువర్షాలు లేక పొలాల్లో వేసిన పత్తి మొక్కలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. విత్తనాలకు పెట్టిన ఖర్చు కూడా వృథా అవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

**వాతావరణ శాఖ హెచ్చరిక**
ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి సాధారణం కంటే 15% తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వచ్చే వారంలో చిన్నపాటి వర్షాలు పడినా అది వ్యవసాయానికి సరిపోదని అంటున్నారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి**
ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో అధికారులతో పరిశీలన చేయించి, విత్తనాలు, ఎరువులపై సబ్సిడీ ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కరువు ప్రాంతాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. వర్షాలు ఆలస్యమైతే ఈ ఏడాది వరి, పత్తి దిగుబడులు భారీగా తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## బాధ్యతగా ఓటరు నమోదు పత్రాల సమర్పణ

### జనం సాక్షి ప్రతినిధి దర్శనం రాంబాబు చొరవ

**మాడుగులపల్లి, జూలై 15( జనం సాక్షి):**
ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడం, ఓటరు జాబితాలో వివరాలను సరిచూసుకోవడం పౌరుడిగా మన కనీస బాధ్యత అని స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ అన్నారు బుధవారం మాడుగులపల్లి మండల పరిధిలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఓటరు నమోదు సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్ట్, జనం సాక్షి ప్రతినిధి దర్శనం రాంబాబు తన ఓటరు గుర్తింపు కార్డుకు సంబంధించిన అవసరమైన పత్రాలను బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) సుశీల కు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఆరూరి నరేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు గ్రామంలోని అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలు నిర్లక్ష్యం వీడి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ దర్శనం మరియమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## హాలియా క్లబ్ సేవలు అభినందనీయం

### హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్

**హాలియా జనం సాక్షి జూలై 15**



హ లియా క్లబ్ సేవలు అభినందనీయమని హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ అన్నారు . హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మిర్యాలగూడ రోడ్డులో హాలియా కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిప్రోలు శ్రీనివాస్ తనయుడు రవితేజ జన్మదిన సందర్భంగా హాలియా క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు పులిహోర వితరణకార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హాలియా అధ్యక్షుడు క్లబ్ అధ్యక్షులు పొట్టు ముత్తు వెంకటేష్ గతంలో రక్తదాన శిబిరం మజ్జిగ పంపిణీ అల్పార వితరణ అనేక కార్యక్రమాలు చేపట్టడం హర్షణ ఏమన్నారు. ఈ సందర్భంగా పలువురు రవితేజకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సేవా కార్యక్రమంలో మాకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు సేవే మా లక్ష్యం తో తలపెట్టిన ఈ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్క క్లబ్ సభ్యులకు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారుపేదవారికి ఉపయోగపడే ఎటువంటి సహాయ సహకారాలు అయినా మా క్లబ్ ముందు ఉంది సేవలో పాల్గొంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్బు కోశాధికారి పోలిశెట్టి మహేష్ హాకీ నాగరాజు తేలప్రోలు ఉదయ్ రవీందర్ సముద్రాల అరవింద కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ వీరమళ్ళ కృష్ణయ్య అనుముల మండల ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పోలా సైదులుమంచుకొండ వెంకటేశ్వర్లు కొండూరు వెంకటేశ్వర్లు ఊరే వేణు పాంపాటి శ్రీను తే లప్రోలు శేఖర్ ఎల్ఐసి శీను తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



యాదాద్రి, కరస్పాండెంట్ జులై 15 (జనం సాక్షి) జిల్లాలో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ అధ్యక్షతన జిల్లా నేరాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన నేరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, శాంతిభద్రతలు, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ భద్రత, సాంకేతిక వనరుల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యతతో కూడిన విచారణ జరిపి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నేరాల నివారణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామస్థాయిలో ఇంటెలిజెన్స్ వ్యవస్థను పటిష్టం చేసి నేరాలను ముందుగానే అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.
సమానవి పోర్టల్ మరియు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ను సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణ, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. అలాగే లా అండ్ ఆర్డర్, సిసిఎస్, సైబర్ సెల్, ఐటీ సెల్ మధ్య సమన్వయాన్ని మరింత పెంచి కేసుల ఛేదనను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. గ్రామాల వారీగా సీసీటీవీ కెమెరా నెట్‌వర్క్ విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. అదేవిధంగా పెట్రోలింగ్, నాకాబందీ, వాహన తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించి నేరస్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, సైబర్ నేరాల నివారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.
ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన మరియు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికార బాధ్యత అని పేర్కొన్న జిల్లా ఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా అంకితభావంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, సీసీఎస్, సైబర్ సెల్, ఐటీ సెల్ మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన 2005-06 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు

**మర్రిగూడ, జూలై 15 (జనంసాక్షి)**
ఇటీవల అకస్మాత్తుగా మరణించిన తమ స్నేహితుడు కృష్ణంరాజు కుటుంబానికి మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు మానవత్వాన్ని చాటుతూ రూ. 52,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
స్నేహితుడి కుటుంబం కష్టకాలంలో ఉందని తెలుసుకున్న బ్యాచ్ సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్నేహితుడి కుటుంబానికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని, అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, స్నేహితుల మధ్య ఉన్న అనుబంధానికి ఇది మంచి నిదర్శనమని కొనియాడారు.

## పోగొట్టుకున్న చరవాణిలను బాధితులకు అందజేసిన గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు

**పి.ఏ.పల్లి,జూలై 15 (జనంసాక్షి):**
పోగొట్టుకున్న చరవాణిలను బాధితులకు గుడిపల్లి ఎస్ ఐ నర్సింహులు బుధవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎస్ ఐ ఆర్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న మరియు చోరీ చేసిన చరవాణిలను వెంటనే ట్రేస్ అవుట్ చేసి బాధితులకు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**నేరేడుచర్ల( జనంసాక్షి ) :**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన నైపుణ్య దినోత్సవ సందర్భంగా స్పందన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నళిని అధ్యక్షతన విద్యార్థుల కోసం ప్రేరణాత్మక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి మోటివేషనల్ స్పీకర్ లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. ఆధునిక కాలంలో విద్యతో పాటు కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, క్లబ్ సభ్యులు కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, లాయర్ విశ్వనాథ్, గంధం సావయ్య, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** ఈ నెల 19న చిలుకూరులో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బూర సైదులు,ఎడెల్లి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవన్ లో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. అఖిలభారత యువజన సమాఖ్య 1959 మే3న ఆవిర్భవించి నాటి నుండి భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుకుదేవ్ , సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి అమరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని దేశంలో ఉన్న యువతరం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు సమ సమాజ అభివృద్ధికై పాటుపడుతున్న ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, విద్యా అవకాశాల కోసం, ఉద్యోగ ఉపాధి హక్కుల కోసం, డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈనెల 19న చిలుకూరు మండల కేంద్రంలో దొడ్డ నరసయ్య భవనంలో మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో యువజనులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ గౌరవ అధ్యక్షులు కుక్కడపు శౌరి, కమిటీ సభ్యులు రెడ్డిమల్ల శ్రీను, బూర సాయిదిలీప్, తండారిపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



### కోళ్ల ఫారం తొలగించాలంటూ గ్రామస్థుల ఆందోళన

# రోడ్డుపై ధర్నా..

### వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి..

**చింతపల్లి, జులై 15(జనంసాక్షి)**
చింతపల్లి మండలం జర్పుల తండా హోమంతలపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన కోళ్ల ఫారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామస్థులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. కోళ్ల ఫారం నుంచి వెలువడుతున్న తీవ్ర దుర్వాసన, ఈగల బెడద కారణంగా గ్రామంలో నివసించడం దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.
గ్రామస్థుల ఆందోళన విషయం తెలుసుకున్న చింతపల్లి ఎంపీడీవో సుజాత, స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అంశంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి సమీపంలో కోళ్ల ఫారం నిర్వహించడం వల్ల తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని, ఈగల సమస్య రోజురోజుకూ పెరుగుతోందని గ్రామస్థులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, ఇళ్లలో ప్రశాంతంగా ఉండలేకపోతున్నామని, భోజనం చేయడానికే ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోళ్ల ఫారాన్ని గ్రామ శివారు నుంచి తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైపాల్ నాయక్, వార్డు సభ్యులు రమేష్, రాజు, వెంకట్రాం, నరి, మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఉప సర్పంచ్ దసురు, వార్డు సభ్యుడు మధు, శ్రీను, గ్రామస్థులు శంకర్, పాండు, బిక్షం, కిషన్, రవి, రాజు, రమేష్, కుమార్, రాజు నాయక్, సంతోష్, బాలు, నారియా, వెంకటేష్, గాంధీ, జిత్తు, గురు, శ్రీను రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు..




## శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థినీలకు 'పోలీస్ అక్క' కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం

**హుజూర్‌నగర్, (జనం సాక్షి):**
పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థినీలకు 'పోలీస్ అక్క' కార్యక్రమంపై బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం హుజూర్‌నగర్ 2వ ఎస్ఐ హనుమాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ హనుమాన్, మహిళా కానిస్టేబుల్ సింధు విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా సాధికారత, మహిళల రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యార్థినులకు ఏవైనా సమస్యలు ఎదురైతే ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మహిళల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ అనుసరిస్తున్న అనుకూల దృక్పథం, బాధితులకు అందించే కౌన్సెలింగ్, సరైన మార్గదర్శకత్వం (గైడెన్స్) గురించి విద్యార్థినులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు మిర్యాలగూడ పట్టణంలో పోలీసుల విస్తృత తనిఖీలు

## నంబర్ ప్లేట్ లేని 11 ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని 27 వాహనాలు సహా మొత్తం 38 వాహనాలు సీజ్

జనంసాక్షి, మిర్యాలగూడ :
జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలపై నిఘా పెంచేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో బుధవారం తెల్లవారుజామున విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. మిర్యాలగూడ ఇంచార్జ్ డీఎస్పీ రవి గారి పర్యవేక్షణలో 1 టౌన్ సీఐ నాగభూషణ్, 2 టౌన్ సీఐ సోమ నర్సయ్య, రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్ ల ఆధ్వర్యంలో 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారి మార్గాలు, ప్రవేశ–నిష్క్రమణ ప్రాంతాలు, రద్దీ కూడళు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వాహనాల రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సంచరిస్తున్న నంబర్ ప్లేట్ లేని 11 ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని 27 వాహనాలు సహా మొత్తం 38 వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. అదేవిధంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలను సేకరించారు. రాత్రి వేళల్లో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు పాత నేరస్థుల కార్యకలాపాలపై కూడా పోలీసులు ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవి మాట్లాడుతూ, నేర నియంత్రణ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన నంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మిర్యాలగూడ పట్టణంలో నేర నియంత్రణ లక్ష్యంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని డీఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.






# రైతన్న గోస తీరేది ఎప్పుడు

## అప్పుచేసి పెట్టుబడి పెట్టి ఎదురుచూస్తున్న రైతన్న

**వలిగొండ, జూలై 15 (జనంసాక్షి )**
రైతన్న గోస తీరేది ఎప్పుడో. దేవుడు కరుణించేది ఎప్పుడో. దేశానికి వెన్నుముక రైతన్న. కానీ నేడు రైతు దిగులుగా కూర్చున్నాడు. సరైన సమయానికి వర్షాలు పడకపోవడం వలన మొదటిసారి పత్తి విత్తనాలు పెట్టి ములవకపోయినా, మళ్లీ ఆశతో రెండోసారి కూడా విత్తనాలు వేసి ఆశగా ఎదురు చూశారు. కానీ వర్షాల జాడలేక రైతన్నకు కన్నీళ్లు మిగిలాయి. రెక్క ఆడితే గాని డొక్కా నిండని పేద రైతు గుండె ఆవేదన ఎవరికి అర్థం కావట్లేదు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు నేడు వానలకై మొక్కని దేవుడు లేడు. చెయ్యని పూజలు లేవు. వ్యాపారం నష్టం వస్తే పూడ్చుకుంటాడు. ఉద్యోగి నెల జీతం బోనస్ రూపంలో అయినా వస్తుంది. కానీ రైతు కష్టం సాగు చేస్తేనే మూడు మెతుకోలు మనందరి నోట్లోకి ఆహారం అవుతుంది. రైతు బాధపడితే దేశానికి నష్టం. కానీ అదే రైతు చిరునవ్వుతో ఉంటే లోకమంతా సుభిక్షం అవుతుంది. ఇంకనైనా దేవుడు వర్షాలు కురిపించాలని మనందరం కోరుకుందాం.

### ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చిన్నపాక శ్రీనివాస్



**రామన్నపేట, జూలై 15 (జనంసాక్షి):**
రాజ్యాగం కల్పించిన కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ప్రక్రియ అత్యంత కీలకమైందనీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చిన్నపాక శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ప్రతి కుటుంబం తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైందని ప్రతి ఓటరు కు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారం జాగ్రత్తగా నింపి ఎన్నికల అధికారులకు బి ఎల్ ఓ, పార్టీల బి ఎల్ ఎ ఏజెంట్ కు పారం అందించాలని చిన్నపాక శ్రీనివాస్ సూచించారు. ఫారం నింపి ఇవ్వని పక్షంలో ఓటు ఉండదని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు మిస్ కాకుండా చూసే బాధ్యత మన అందరిపై ఉందని, ఇంటింటికి వెళ్లి ఓటరుకు కార్యకర్తలు సూచించాలని తెలిపారు. ఎవరైతే సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు నిష్పక్ష పాతంగా పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు.

# యరగండ్లపల్లిలో కేంద్ర బృందం పర్యటన

## వికసిత్ భారత్ - జి రామ్ జి కూలీలకు మరియు రైతులకు అవగాహన కార్యక్రమం

**మర్రిగూడ, జూలై 15 (జనం సాక్షి)**
మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో అమలవుతున్న వికసిత్ భారత్ ? జి రామ్ జి కూలీలకు మరియు రైతులకు అవగాహన కార్యక్రమం – కార్యక్రమం పనులను కేంద్ర బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి పురోగతిని అధికారులు పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర బృందం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందానికి చెందిన జాయింట్ సెక్రటరీ లాల్ చందమ, అండర్ సెక్రటరీ రాజీవ్ రాణా, అసిస్టెంట్ డైరెక్టర్ నీతూ, జాయింట్ కమిషనర్ శేష కుమార్, ఎస్ బి ఎం డైరెక్టర్ మురళి, నల్గొండ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సీఈఓ ఉ ఏసీ (ఎల్‌బీ) ప్రేమకరణ్ రెడ్డి, డీఆర్‌డీఓ వై. శేఖర్ రెడ్డి, ఈఈ (పంచాయతీరాజ్) నల్గొండ, డీపీఓ జె. శంకర్ నాయక్, ఎంపీడీఓ జి.సి. మునయ్య, ఎంపీఓ బి. రవికుమార్, పంచాయతీ కార్యదర్శి ఐ. శ్రవణ్ కుమార్, ఏపీఓ జయరాజు, ఈసీ వివేక్, ఏపీఎం ఎ. వెంకటేశ్వర్లు, డీపీఎం, టెక్నికల్ అసిస్టెంట్ నర్సింలు, ఏపీడీ ఎన్. బాలకృష్ణ (దేవరకొండ), ఎఫ్ఏ శ్రీశైలం తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు

**హాలియా జనంసాక్షి జూలై 15**
ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. నిడమనూరు ఎమ్మార్వో కార్యాలయం నందు అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. జెసి గారు మాట్లాడుతూ మీ యొక్క బిఎల్ఏలతో ప్రతి ఒక ఓటరుకు ఎన్నిమరేషన్ ఫారం అందేలా చూడాలి మరియు అట్టి దరఖాస్తుల వివరాలు నింపిన తర్వాత బి ఎల్ వో లకు ఇచ్చే విధంగా ప్రత్యేకంగా చొరవ తీసుకోగలరని తెలియజేశారు. లేనియెడల వారి యొక్క ఓటరు గుర్తింపు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డిరెడ్డి గారు మాట్లాడుతూహాలియా మున్సిపాలిటీలోని పోలింగ్ బూతులను ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ కార్యాలయలలో ఉండే విధంగా చూడగలరు, మరియు ఎక్కడఅయితే నివాసం ఉంటున్న ఓటరు అదే బూతులో ఓటు ఉండే విధంగా చూడాలని కోరినారు, ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ వేరే వేరే బూతులలో ఉండడం వలన ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే బూతులో వచ్చే విధంగా చూడాలని నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ గారికిగారికి విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో నాగార్జునసాగర్ అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నివాళి



వలిగొండ, జూలై 15 (జనం సాక్షి ) మండలంలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన బుసిగంపల మల్లయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన దశదినకర్మ సందర్భంగా మల్లయ్య చిత్రపటానికి టియుడబ్ల్యూజేఐజేయు మండల అధ్యక్షుడు పడమటి దామోదర్ రెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయి ని యాదగిరి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో అంజయ్య, వెంకటేశం, ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



### 47కు పైగా చోరీ కేసుల్లో నిందితుడైన

# అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్ట్

## సీఐ రాఘవ రావు

**నల్లగొండ, జూలై 15,(జనంసాక్షి):**
నల్లగొండ పట్టణంలోని రామగిరి ప్రాంతంలో ఉన్న హనుమాన్ స్పోర్ట్స్ షాప్‌లో జరిగిన రూ.3.40 లక్షల నగదు చోరీ కేసును నల్లగొండ టూ టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 47కు పైగా చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న అంతర్‌రాష్ట్ర పాత నేరస్థుడు కందుల సత్యనారాయణ అలియాస్ సత్తిబాబును అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.52 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, జూలై 3వ తేదీ రాత్రి హనుమాన్ స్పోర్ట్స్ షాప్ షట్టర్ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించిన నిందితుడు కౌంటర్‌లో భద్రపరిచిన రూ.3.40 లక్షల నగదును అపహరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు కందుల సత్య నారాయణ అలియాస్ సత్తిబాబు ప్రస్తుతం హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో నివాసం ఉంటున్నాడని, స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా మండపేట మండలంలోని ఏడిద గ్రామమని పోలీసులు తెలిపారు. ఇతనిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి 47కు పైగా చోరీ కేసులు నమోదై ఉన్నాయని వెల్లడించారు. సాంకేతిక ఆధారాలు, నిందితుడి కదలికలు, నేర చరిత్ర ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన పోలీసులు జూలై 15వ తేదీ ఉదయం నార్కెట్‌పల్లి బస్ స్టాండ్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో అతని వద్ద నుంచి రూ.52 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో, టూ టౌన్ సీఐ ఎస్. రాఘవరావు ఆధ్వర్యంలో ఎస్ఐ డి. సైదబాబుతో పాటు పోలీసు సిబ్బంది లావూరి బాలకోటి, మహమ్మద్ షకీల్ దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. కేసును త్వరగా ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## హైకోర్టు న్యాయవాది మిర్యాల రవీందర్



రామన్నపేట, జులై 15 (జనంసాక్షి): విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు గురువుల సహకారం చదువులో తప్పక అవసరమని హైకోర్టు న్యాయవాది మిర్యాల రవీందర్, జడ్చర్ల డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ గంజి సుకన్య అన్నారు. బుధవారం మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన మిర్యాల రవీందర్ తల్లిదండ్రులు మిర్యాల హరి గోవింద్ - జయ లక్ష్మీ సౌజన్యంతో మునిపంపుల ఉన్నత పాఠశాల విద్యార్థులకు 700 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డి విద్య అని, క్రమశిక్షణ పట్టుదలతో బాగా చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు ఊరికి ఎంతో పేరు తెచ్చిన వారవుతారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ.. ఉత్తమ పౌరులుగా రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమని విద్యార్థులకు సూచించారు. మునిపంపులలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నవారు మన విద్యార్థుల కోసం ఇలా ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఇంకా 4దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం రవీందర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, ఏ ఏ పీ సి చైర్మన్ బత్తిని వెంకటమ్మ, వార్డ్ మెంబర్ యదాసు లక్ష్మణ్, సేవా భారతి సంస్థ చైర్మన్ మన్నే పద్మా రెడ్డి, మాజీ సర్పంచ్ యాదాసు యాదయ్య, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, పాఠశాల టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి

- రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి
- ఉద్యానవన డీడీ శేఖర్

పి.ఏ.పల్లి,జూలై 15(జనంసాక్షి) రైతు ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి సాధించాలని ఉద్యానవన శాఖ డీడీ శేఖర్ అన్నారు. బుధవారం కొనమేకల వారి గూడెం వద్ద ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగు కాకుండా ఆరుతడి,పండ్ల తోటలు సాగు చేయాలని సూచించారు.ఆరుతడి పంటలు ఇప్పటికే జిల్లాలో భారీ ఎత్తున్న సాగు చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ పై డ్రిప్ పరికరాలు అందిస్తున్నారని అన్నారు.ఆయన వెంట మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి,అగ్రికల్చర్ ఆఫీసర్ రవికుమార్,మార్కెట్ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం..

# ప్రాణాలు కాపాడుకుందాం!

## వాహనదారులకు మోటకొండూరు పోలీసుల అవగాహన

మోటకొండూరు,జులై 15(జనంసాక్షి): రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అప్పుడే ప్రమాదాలను నివారించగలమని మోటకొండూరు ఎస్సై డి అశోక్ సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం మోటకొండూరు మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో 'రోడ్ సేఫ్టీ' (రోడ్డు భద్రత) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ వాహనదారులతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు. అతివేగంగా వెళ్లడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడటం లాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల జరిగే ప్రాణనష్టాన్ని గ్రామస్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు పలువురు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌పై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు..

## సీఎం, మంత్రి ఉత్తమ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం..



కోదాడ( జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నేతలు కలిసి కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ శివశంకర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రిని తీవ్రవాది, ఉగ్రవాది, నరహంతకుడు అంటూ మాజీ ఎమ్మెల్యే విమర్శించడం అత్యంత దారుణమన్నారు. ఇలాంటి ఉన్మాద వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడిన బొల్లం మల్లయ్య యాదవ్‌పై తక్షణమే కేసు నమోదు చేసి, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న చరవాణిలను బాధితులకు అందజేసిన గుడిపల్లి ఎస్ ఐ నర్సింహులు



పి.ఏ.పల్లి,జూలై 15(జనంసాక్షి): దొంగతనం మరియు పోగొట్టుకున్న చరవాణిలను గుడిపల్లి ఎస్సై నర్సింహులు బుధవారం నాడు బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఈ ఐ ఆర్ ద్వారా చరవాణిలను పోగొట్టుకున్న బాధితులకు బుధవారం నాడు అందజేశారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంతో చోరికి గురైన చరవాణిలను సి ఈ ఐ ఆర్ ద్వారా త్వరగా ట్రేస్ అవుట్ చేసి బాధితులకు అందజేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఏ.పల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గా తూటిపల్లి సత్తమ్మ నాగేష్ ఎన్నిక..!

❍ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జి.ఆర్,మండల పార్టీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి



పి.ఏ.పల్లి,జూలై 15 (జనంసాక్షి): పి.ఏ.పల్లి మండలంలోని సర్పంచ్లు సమావేశం ఏర్పరుచుకొని దేవరకొండ శాసన సభ్యులు నేనవత్ బాలునాయక్ ఆదేశానుసారం పి.ఏ.పల్లి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి వీరబోయిన ఎల్లయ్య యాదవ్ సమక్షం లో పి.ఏ. పల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గా పోతిరెడ్డిపల్లి సర్పంచ్ తూటిపల్లి సత్తమ్మ నాగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా రాంపురం సర్పంచ్ రమావత్ అనిత లక్ష్మణ్ నాయక్,ప్రధాన కార్యదర్శి గా మేడారం సర్పంచ్ గొంగాడాల వెంకటయ్య,కార్యదర్శిగా బాలాజీ నగర్ సర్పంచ్ మెగావత్ కిషన్ నాయక్,కోశాధికారిగా మల్లాపురం సర్పంచ్ కోలుకుపల్లి చందన శ్రీకాంత్, మరియు కార్యవర్గ సభ్యులుగా రమావత్ రాము, ఇస్లావత్ నాగు నాయక్,మద్దిమడుగు వినోద్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నందు సర్పంచులకు సంబంధించి ఏమైనా ఇబ్బంది ఉంటే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు గా ఎన్నిక అవ్వడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఎవరికి కేటాయించవద్దు

## ఆర్యవైశ్య సంఘం నాయకులు బొమ్మిడి అశోక్



సూర్యాపేట(జనంసాక్షి): సూర్యాపేటపట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన బెలిదే శ్రీనివాస్ గెలుపు కోసం తాను విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ఆయన గెలుపుకై కృషి చేశానని ఆర్యవైశ్య సంఘం నాయకులు బొమ్మిడి అశోక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో బెలిదే శ్రీనివాస్‌గెలుపొందిన తర్వాత తాను సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కోరినట్లు తెలిపారు.ఆ పదవికి తీవ్ర పోటీ ఉందని, ఎవరికి కేటాయించడం లేదని తనతో చెప్పడంతో తాను కూడా పదవిని వద్దనుకున్నట్లు తెలిపారు.ఎన్నికల అనంతరం నూతన కమిటీ విస్తరణలో భాగంగా పదవులను కేటాయించేటప్పుడు కూడా సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్, పీఆర్వో పదవులను కమిటీ నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారని అన్నారు.కానీ ఇప్పుడు ఆ పదవిని కేటాయించే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. గతంలో తనకు హామీ ఇచ్చిన విధంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని రద్దు చేయడంతో పాటు ఎవరికీ కేటాయించవద్దని అన్నారు.ఈ విషయం గురించి ఆర్యవైశ్య సంఘ పెద్దలు కూడా మాట్లాడాలని కోరారు.అవసరమైతే ఈ నెల 19న జరగనున్న సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కూడా అడ్డుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమా సుమన్, వీరవెల్లి విజయ్, బజ్జూరి శ్రీనివాస్, గజ్జల నరేష్, ఇమ్మడి సందీప్, షీలా శంకర్, బొమ్మిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సానుభూతిపరురాలు లింగ నాగరత్నమ్మ మృతి

## ఎర్రజెండా కప్పి నివాళులర్పించిన భాగం హేమంతరావు, మొహమ్మద్ మౌలానా

ఖమ్మం రూరల్, జూలై 15 (జనంసాక్షి): ఖమ్మం రూరల్ మండలానికి చెందిన దివంగత సిపిఐ సీనియర్ నాయకుడు లింగ రామయ్య సతీమణి, పార్టీ సానుభూతిపరురాలు లింగ నాగరత్నమ్మ బుధవారం తన నివాసంలో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు మృతురాలి నివాసానికి చేరుకుని ఆమె భౌతికకాయంపై అరుణ పతాకం కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లింగ నాగరత్నమ్మ మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతురాలికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి



సభ్యుడు సిద్దినేని కర్ణ కుమార్, పాలేరు నియోజకవర్గ నాయకుడు లింగా వెంకటనారాయణ, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గ్రామ నాయకులు చుండూరు కృష్ణ, పట్టాభి తదితరులు పాల్గొని మృతురాలికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత

ఖమ్మం రూరల్, జూలై 15 (జనంసాక్షి): నిరుపేదలకు సొంతింటి కలను సహకారం చేయడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్ నాయక్, కౌన్సిలర్లు బానోత్ ఫుల్‌చంద్



నాయక్, బానోత్ దివ్య, కడవ నవీన్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఇంటి శుభారంభం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

# గ్రామాల్లో సామరస్యం ధర్మ పరిరక్షణే లక్ష్యం

సూర్యాపేట(జనంసాక్షి): త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్రం సందర్భంగా త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారిచే శ్రీరామ హృదయ సమీక్ష సమావేశంను బుధవారం జిల్లా కేంద్రంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా అహోబిల రామానుజ జీయర్ స్వామిజీ మాట్లాడుతూ గ్రామాల్లో ధర్మ పరిరక్షణ, ప్రజల్లో భక్తి భావం, సామరస్య వాతావరణం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. శ్రీరాముని కరుణ, ఆశీర్వాదాలు ప్రతి గ్రామానికి చేరేలా శ్రీరామ హృదయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో భక్తి, ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతాయని చెప్పారు. వికాస తరంగిణి సేవకులు ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే ఏకోత్తర సహస్ర కలశాభిషేకం విశిష్టమైన ఆధ్యాత్మిక మహోత్సవమని పేర్కొన్నారు. శాస్త్రోక్తంగా సిద్ధం చేసిన పవిత్ర ద్రవ్యాలతో కలశాభిషేకం నిర్వహించడం ద్వారా దైవానుగ్రహం లభిస్తుందని తెలిపారు. ఈ పవిత్ర కలశాలు గ్రామాలకు చేరుకోవడంతో సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, గ్రామాల్లో ఎలాంటి ఉపద్రవాలు లేకుండా అన్ని వర్గాల ప్రజల మధ్య సామరస్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, మురళీధరచార్యులు, రామానుజచార్యులు, అశోక్ రావు, శ్రీనివాస్ రెడ్డి, భాస్కరరావు, చకీలం వేణుగోపాల్, ఈశ్వర్ రెడ్డి, నిర్మల, విజయకుమార్ గురవయ్య, మల్లికార్జున్, శ్రీధర్, రవీందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రి సమస్యలపై బీఆర్ఎస్ రణభేరి

## ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన దీక్ష

### ఖాళీ పోస్టులు భర్తీ చేసి వైద్య సేవలు మెరుగుపరచాలని డిమాండ్

భద్రాచలం జూలై 15 (జనంసాక్షి) భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం ఆసుపత్రి ఎదుట రణభేరి నిరసన దీక్ష నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల లేమి, రోగులకు సరైన వైద్య సేవలు అందక పోవడం వంటి సమస్యలపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్య వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు సేవలు అందించే భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఆధునిక వైద్య పరికరాలు, అత్యవసర వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు మానే రామకృష్ణ మాట్లాడుతూ




ఆసుపత్రిలో వైద్యుల కొరత, పరికరాల లేమి, రోగులకు సరైన సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడకూడదని హెచ్చరించిన బీఆర్ఎస్ నాయకులు, సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిరసన దీక్షకు తెలంగాణ ఉద్యమ నాయకులు తిప్పన సిద్దులు, మాజీ జెడ్పీటీసీ గుండు శరత్‌బాబు, ఆదివాసీ నాయకులు పూనెం వీరభద్రం, పాయం రవివర్మ, వ్యాపారవేత్త యశోద నాగేష్, మాల మహానాడు నాయకుడు దాసరి శేఖర్‌తో పాటు పలువురు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ, మహిళా విభాగ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పేట పోలీసులు ప్రత్యేక నిఘా

# చట్టవిరుద్ధంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

అశ్వారావుపేట జూలై15,(జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ ఆదేశాల మేరకు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట ప్రాంతానికి అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ అనుమతులు, చెల్లుబాటు అయ్యే రవాణా పత్రాలు లేకుండా లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా ఇసుకను తరలించడం చట్టవిరుద్ధం. ఇటువంటి అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), గనులు మరియు ఖనిజాల అభివృద్ధి మరియు నియంత్రణ చట్టం (ఎమ్ఎమ్డిఆర్ యాక్ట్)తో పాటు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణలోకి అక్రమంగా ఇసుక రవాణా చేసే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, నిర్వాహకులు, ఈ అక్రమ కార్యకలాపాలకు సహకరించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు ఎవరైనా అక్రమ ఇసుక




రవాణాను గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112 ద్వారా సమాచారం అందించాలని కోరుతున్నాము. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. అశ్వారావుపేట ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు నిరంతరం వాహన తనిఖీలు, ప్రత్యేక నిఘా మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేయడమైనది.

# పారదర్శక ఓటరు జాబితాకు రాజకీయ ప్రతినిధులు సహకారం అందించాలి

## సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ వెల్లడి

భద్రాచలం జూలై 15 (జనంసాక్షి) పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పక్కాగా నిర్వహించడానికి వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బీఎల్‌వో, సూపర్వైజర్లకు సహకరించి సర్ ప్రక్రియ ఓటర్ల జాబితా సవరణ సక్రమంగా జరిగేలా చూడాలని భద్రాచలం నియోజకవర్గం ఈఆర్‌ఓ, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సంబంధిత వివిధ రాజకీయ పార్టీల



ప్రతినిధులకు సూచించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో భద్రాచలం నియోజకవర్గం లోని వివిధ పార్టీల ప్రతినిధులతో సర్ ప్రక్రియ షెడ్యూల్, సమగ్ర ఓటర్ల జాబితా తయారీ నిర్వహణలో అనుసరించవలసిన అంశాలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేసి కుటుంబ సభ్యుల వివరాలు ఓటర్ జాబితాలో నమోదు చేస్తున్నారని, ఈ ప్రక్రియకు పోలింగ్ స్టేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా బిఎల్ఓ లకు సహకారం అందించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు, ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లారా లేక మృతి చెందారా, రెండు చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా గమనించాలని అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దారు రవికుమార్, డీటీ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ తీర్మానం ఎక్సైజ్ శాఖకు వర్తించదా..

## ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి..




**భద్రాచలం జూలై 15 (జనంసాక్షి)**
బెల్ట్ షాపులు తొలగించాలని గ్రామపంచాయతీ తీర్మానం చేసినా ఎక్సైజ్ శాఖ అమలు చేయకపోవడం దుర్మార్గమని గ్రామపంచాయతీ తీర్మానం ఎక్సేంజ్ శాఖకు వర్తించదా అని ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి ప్రశ్నించారు. బుధవారం ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా కమిషనర్ సోమిరెడ్డికి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీతాలక్ష్మి మాట్లాడుతూ గుడి, బడి అని ఏమి తేడా లేకుండా పట్టణ వ్యాప్తంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని అన్నారు. మద్యం ఏరులై పారి యువత బానిసలుగా మారుతున్నారని అన్నారు. మద్యం మత్తులో మహిళలపై యువతులపై అగత్యాలకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ వ్యాప్తంగా విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ చేసిన తీర్మానాన్ని అమలు చేస్తూ బెల్ట్ షాపులను తొలగించకపోతే 5వ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు నెంబర్ ఇర్పా అనసూయ ఐద్వా సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి, కనక శ్రీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న ఎంపీ రేణుకా చౌదరి చంద్రుగొండ పర్యటన

**చంద్రుగొండ, జులై 15( జనం సాక్షి):**
చంద్రుగొండ మండలంలో ఎంపీ రేణుకా చౌదరి ఈనెల 17న పర్యటించిన ఉన్నారని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ రేణుక చౌదరి శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ అంకిరెడ్డి కృష్ణారెడ్డి భోజ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## కొండరెడ్లకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని

# ఐటీడీఏ ఎదుట ధర్నా..

### - పీవో బి రాహుల్ కు వినతిపత్రం అందజేసిన కొండరెడ్లు

**భద్రాచలం జూఐలై 15 (జనంసాక్షి)**
అశ్వారావుపేట మండలం గాండ్లగూడెం కొండరెడ్లకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ బుధవారం భద్రాచలం ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం పీవో బి. రాహుల్ కు ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ముర్ల రమేష్ మాట్లాడుతూ సామాజికంగా విద్య , ఉద్యోగ రంగాలలో వెనుకబడి అనేక సంవత్సరాల నుంచి కనీస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న కొండరెడ్లకు మౌళిక సమస్యలు పరిష్కరించి మాకు న్యాయం చేయలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, మౌళిక సమస్యలైన విద్యుత్తు, రహదారులు , తాగునీరు , సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పిశెట్టి రవిందర్ రెడ్డి, బొల్లి దాసిరెడ్డి, ఉప్పిశెట్టి మాంగారెడ్డి, గురుగుంట్ల నాగమణి, ఉప్పిశెట్టి దుర్గమ్మ , ఉప్పిశెట్టి కన్నపురెడ్డి, పూజారి చిన్నపరెడ్డి , చుక్కమ్మ, జ్యోతి, మంగమ్మ పాల్గొన్నారు .

# నిర్మాణంలో ఉన్న గ్రామ సమైక్య భవనాలు తనిఖీ

### ○త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం ○జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి విద్యా చందన





**టేకులపల్లి,జూలై 15(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలో నిర్మాణంలో ఉన్న పలు గ్రామ సమైక్య భవనాలను అదనపు జిల్లా కలెక్టర్,జిల్లా గ్రామిణ అభివృద్ధి శాఖ అధికారి విద్యాచందన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి వెంట పంచాయతీ రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఉన్నారు. టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామపంచాయతీ థారపాడు, లక్ష్మీపురం గ్రామాలలో, బోడు గ్రామ పంచాయతీ పరిధి నందు, గోలియాతండ ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో నిర్మిస్తున్న గ్రామ సమాఖ్య భవనాలను తనిఖీ చేశారు. ఈ భవనాలను నిర్మిస్తున్న సప్లయర్లను,సంబధిత శాఖ ఇంజనీర్లను ఈనెల ఆఖరు వరకు త్వరతి గతిన పూర్తి చేయాల ని, ఈ నెల 20 వ తేదీ వరకు పూర్తయిన వాటికి బిల్లులు పూర్తి చేయాలని ఆదేశించినారు. టేకులపల్లి మూడుకాలనీ నందు కస్తూరిబా పాఠశాల బాలికల కు యూనిఫామ్ తయారు చేస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీదేవి,ఏఈ నవీన్, ఏపీవో కాళంగి శ్రీనివాస్,ఈసీ తిరుపతయ్య, ఏపీఎం కరుణాకర్, సర్పంచులు పోడెం స్వరూప, కార్యదర్శులు సన్యాసి, లక్ష్మణ్ లు టి ఏ ఈశ్వరి, సీసీలు సునీల్, బాయమ్మ, నాగేశ్వర రావు, ఎఫ్ ఎ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి రామవరం లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన

### పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు

### ఆళ్ల పెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్



**ఆళ్లపల్లి జూలై 15 ( జనంసాక్షి):** మండల పరిధిలోని అడవిరామవరం గ్రామం లోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లను సందర్శించడం జరిగిందని తెలిపారు మండలంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి వారి కళ్ళల్లో ఆనందం నింపాలని మన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు ఏజెన్సీ లో ఉన్న అడవి రామవరం గ్రామంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఎలా జరుగుతుందని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు 2002 సంవత్సరం ఆధారంగా ఎస్ఐఆర్ ఫామ్ ని తప్పులు లేకుండా తగు జాగ్రత్తలతో దరఖాస్తు చేసుకోవాలని బి ఎల్ ఓ లకు సహకారం అందించి ఎస్ ఐ ఆర్ పామ్ పూర్తి వివరాలతో నింపాలని అన్నారు స్కూల్లో మధ్యాహ్న భోజనం క్వాలిటీని పరి శీలించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు అనంతరం అడవి రామ వరం గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం అనసూర్య దంపతులు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ ని సన్మానించి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు తాళ్లపల్లి కృష్ణ హరి,ఎండి అతహారం, కోనేటి వీరభద్రా చారి,తెల్లం జనార్ధన్, జలగం సాయికుమార్ గౌడ్, భరత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వార్షికోత్సవ కరపత్రం విడుదల

**టేకులపల్లి,జులై 15(జనంసాక్షి):**
క్రైస్తవ హక్కుల రక్షణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండవ రెండవ వార్షికోత్సవం ఈ నెల 24న వరంగల్ పట్టణంలో జరగనున్నందున టేకులపల్లి మండలం మంగల్ తండాలోని బిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాస్టర్ టి బోయాజ్ మందిరంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిహెచ్ ఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జన్ను ఇర్మియ. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవా పాస్టర్ పాల్ జాషువా. నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా ఇన్చార్జి రేవా పాస్టర్ నెహెమ్యా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బిషప్ బర్లా బాబురావు, భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ రాజు రామ్ చందర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ బ్రదర్ అనిల్ జిల్లా నాయకులు రాజ్ పాల్, సేవకుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి యొక్క 2వ వార్షికోత్సవ సభ జూలై 24వ తేదీన వరంగల్ మహా పట్టణంలో భారీ ఎత్తున జరగబోవుచున్న సందర్భంగా ఆ సభ యొక్క కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ప్రార్ధనతో ప్రారంభించడం జరిగింది. జాతీయ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జన్ను ఇర్మియ మాట్లాడుతూ సి హెచ్ ఆర్ ఎస్ ప్రధాన మైన 25 అంశాలతో కూడిన డిమాండ్స్ ని వివరించి దిశా నిర్దేశం చేశారు. అందరూ కలిసి ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ సమాజం కోసం, సేవకుల కోసం, అందరికీ న్యాయం జరిగేంత వరకు రాజ్యాంగం కల్పించిన ప్రతి హక్కు ను సాధించుకునేంతవరకు పోరాడుతామని తెలియజేసి అందరూ సి హెచ్ ఆర్ ఎస్ తో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల సిహెచ్ ఆర్ఎస్ 5 గురితో నూతన కమిటీ 11 మందితో కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాస్టర్ ఏ శ్రీనివాస్ పాల్, ఉపాధ్యక్షుడి గా పాస్టర్ ఎం మార్క్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ టీ మోసే, సహాయ కార్యదర్శిగా పాస్టర్ దేవదాసు, కోశాధికారిగా పాస్టర్ జె స్టీవెన్, కార్యవర్గ సభ్యులు పాస్టర్ డి అబ్రహం,పాస్టర్ బి ఏసేబు, పాస్టర్ బి అబ్రహం, పాస్టర్ డి యోహాన్, సిస్టర్లు సోనీ, లుదియా,రూతు, ప్రియాంక, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.



## నంబర్ ప్లేట్లు లేని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నంబర్ ప్లేట్ల వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

◆కొత్తగూడెం పట్టణంలో నంబర్ ప్లేట్ నిబంధనల ఉల్లంఘనులపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు

◆36 కేసులు నమోదు, రూ.7,510 జరిమానా విధింపు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 15/జనం సాక్షి**

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలే లక్ష్యంగా ఈ డ్రైవ్ కొనసాగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా నిబంధనలను ఉల్లంఘించిన మొత్తం 36 వాహనాలపై పోలీసులు కేసులు నమోదు చేసి, రూ. 7,510/- జరిమానా విధించి వసూలు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాహన యజమానులు అందరూ తమ వాహనాలకు నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా కనిపించే నంబర్ ప్లేట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నంబర్ ప్లేట్లను వక్రీకరించడం, అంకెలను మార్చడం లేదా స్పష్టంగా కనిపించకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని, ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పట్టణంలో రోడ్డు భద్రతను పటిష్టం చేయడానికి ఇటువంటి డ్రైవ్ లు నిరంతరం చేపడుతామని పోలీసులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పెద్దయ్య చెరువుకు సీతారామ జలాలు మంత్రి తుమ్మల కు అభివాదం తెలిపిన రైతులు

**ములకలపల్లి,జులై 16, జనంసాక్షి :**

కమలాపురం లోని పెద్దయ్య చెరువు జలకళ సంతరించుకుంది. సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్‌బి3 నుండి గోదావరి జలాలు ఎత్తిపోస్తుండగా, ప్రధాన కాలువ నుండి పాటి వాగు మీదుగా గోదావరి నీళ్లు పెద్దయ్య చెరువులోకి చేరుతున్నాయి. మరో రెండు రోజుల్లో చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయి అలుగు పడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు చొరవతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి, ప్రధాన కాలువ గుండా చెరువుకు నీటి మళ్లింపుకు విశేష కృషి చేశారని రైతులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి తుమ్మల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్తి పాపయ్య, కుంజా రామ్మూర్తి, బాల అప్పారావు, గుగ్గిల ఆదినారాయణ, సుగ్గల విజయబాబు, గుడ్దురి నరసింహారావు, కుంజా ప్రమోద్, కల్తీ రామకృష్ణ, గొగ్గల నరేష్, గద్దె మధు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.ఏ మన్మధరావు మృతిలో బంధువులకు భోజన ఏర్పాట్లు

**అశ్వరావుపేట జూలై13,(జనంసాక్షి):**

దమ్మపేట మండలం మందలపల్లికి చెందిన వి.ఆర్.ఏ మన్మధరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం మృతిచెందారు. కాగా బుధవారం ఆయన స్వగ్రామంలో దహన సంస్కారాలు జరిపే సందర్భంలో మానవతా దృక్పథంతో స్థానిక గౌతమ్ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ,బంధువులకు భోజన వసతులు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనాదలకు,నిరుపేదలకు ఈ విధమైన ఏర్పాట్లు,దహన సంస్కారాలు చేస్తున్న గౌతమ బుద్ద సేవా సంస్థ కు చెందిన సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాలడుగుల అబ్బులు,షేక్ అజీమ్, రొయ్యల కుమార్,గ్రామ పెద్దలు దేవరపల్లి అజయ్ కుమార్,చీర్నేని వెంకయ్య,దారా విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఎం మాత్రమే

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 15 (జనంసాక్షి)**

గతంలో ఖమ్మం నగరంలో సమర్థవంతమైన పాలన అందించిన ఘనత సిపిఎం పార్టీకి వుంది అని, ప్రజలకు మరింత చేరువగా వుండటం ద్వారా వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో పార్టీ గెలవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి అని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. బుధవారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోతినేని సుదర్శన్ హాజరు అయి రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల కోసం క్యాడర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ గా చిర్రావూరి లక్ష్మి నర్సయ్య, ఆతర్వాత కాలంలో మరోసారి మున్సిపల్ ఛైర్మన్ గా సమినా అఫ్రోజ్ చిత్తశుద్ధితో నిజాయితీగా, అత్యంత సమర్థవంతంగా పరిపాలన చేశారు అని తెలిపారు. భవిష్యత్ ఖమ్మం నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆనాడే త్రాగు నీరు సౌకర్యం, విశాలంగా రహదారులు, తదితర మౌలిక సదుపాయాలు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా కల్పించారు అని తెలిపారు. ఈరోజు ఖమ్మం నగరంలో ఏ సమస్యలు వచ్చినా ప్రజల వైపు నిలబడి నిత్యం ఆందోళనలు చేయడం ద్వారా మరింతగా ప్రజలకు మరింత మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి పార్టీ ఆందోళనలు ఒక ముఖ్యమైన కారణం అని తెలిపారు. ప్రజలతో మరింతా మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం రాబోయే ఎన్నికల్లో ద్వారా అధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థి లు కార్పొరేటర్ల గా గెలవడానికి తగిన ప్రణాళిక చేసుకోవాలి అని సూచించారు.పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి దేశ సంపద అంతా అదానీ, అంబానీ లకు ధారాదత్తం చేసే పనిలో మోడీ బిజీగా ఉన్నారు అని విమర్శించారు. రోజూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాలు పడుతున్నాయి అని ఆరోపించారు. రాబోయే కాలంలో మోడీ వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు విస్తృతంగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, నాయకులు బండారు రమేష్, జబ్బర్, మీరా సాహెబ్, పి రమ్య, బోడపట్ల సుదర్శన్, ఆవ నాగులు మీరా, ఉపేంద్రర్, పి నాగ సులోచన, మాజీ కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ విద్యకు శ్రీకారం

◆ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసిన ఎంఈఓ ఆనంద్ కుమార్

◆ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు - తల్లిదండ్రులు పిల్లలను చేర్పించాలని పిలుపు

**అన్నపురెడ్డిపల్లి, జూలై 15 ( జనంసాక్షి )**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించే లక్ష్యంతో ప్రారంభించిన ప్రీ ప్రైమరీ (పూర్వ ప్రాథమిక) తరగతులకు అన్నపురెడ్డిపల్లి మండలంలో శుభారంభం లభించింది. మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలను మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ బుధవారం అందజేసి, అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నదేవం, రాజాపురం, ఎర్రగుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వం ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించిందని తెలిపారు. చిన్నారుల సంరక్షణ, బోధన కోసం ప్రత్యేకంగా ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలను నియమించినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రీ ప్రైమరీ తరగతులను ఆధునీకరించేందుకు ప్రతి పాఠశాలకు రూ. 1 లక్ష గ్రాంట్‌ను విద్యాశాఖ అందజేస్తోందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎర్రగుంట ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ శిరీష, ఉపాధ్యాయులు తాటి దుర్గ, కృష్ణవేణి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారే





**అశ్వరావుపేట జూలై15,(జనంసాక్షి):**

నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలోని పలు గ్రామాలలో పర్యటించిన జారే ఆదినారాయణ గండుగులపల్లి గ్రామానికి చెందిన గోరం సురయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిన్నగొల్లగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బడుగు ముత్యాలరావు, చుక్కాల రామలక్ష్మి వారి నివాసాలలో కలిసి పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కు గురైన వంక లక్ష్మణరావు, రమణ దంపతులను వారి నివాసానికి వెళ్లి పరామర్శించి చికిత్స నిమిత్తం భరోసా కల్పించారు. అనంతరం నల్లకుంట గ్రామంలో వాడే కృప,వంకా అలేఖ్యకి సిఎం రిలీఫ్ ఫండ్ (ఆరఓఖఈ) చెక్కులను అందజేశారు. అదే గ్రామంలోని ఓఖఖూ స్కూల్ ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ జరుగుతున్న పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ ,దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గుర్రం మల్లేష్,ఇంటిక శాంతి కుమార్,చిన్నశెట్టి గోపి,దైవ ప్రసాద్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,( పజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.